
సేవ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 19 । జూన్ । 2024 । పేజీలు : 10



## మద్యం షాపుగా మారిన మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం

- బీరు బాటిల్ టేబుల్‌పై పెట్టుకుని విధుల నిర్వహణ
- సోషల్ మీడియాలో వైరల్ అయిన ఫోటోలు
- ఇదేం పని సారు అంటూ కామెంట్ చేస్తున్న జనం



2 లో

- ఎఫ్ఐఆర్ల నమోదు, దర్యాప్తు వరంగల్ నుంచే
- త్వరలో కార్యకలాపాల ప్రారంభానికి సన్నాహాలు
- స్టేషన్‌కు డీఎస్పీ, ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఎస్ఐలు
- స్మగ్లర్లకు చెక్ పెట్టేందుకు పోలీస్ శాఖ ఉక్కుపాదం





# వరంగల్ కేంద్రంగా నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు..!



సూర్య బ్యూరో , వరంగల్ జూన్ 18: మాదక ద్రవ్యాల రవాణపై ఉక్కుపాదం మోపేం దుకు ప్రభుత్వం మరింత పకడ్బందీ కార్య చరణ సిద్ధం చేసింది. త్వరలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (టీన్యాబ్ ) పోలీస్ స్టేషన్‌ను వరంగల్ లో అందు బాటులోకి తీసుక రానుంది. వరంగల్ కేంద్రంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో పాటు ఇక్కడ నుండే కార్యకలాపాలు నిర్వహించేందుకు టీన్యాబ్ ఉన్నతాధికారులు కసరత్తు వేగవంతం చేశారు. వరంగల్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న నార్కోటిక్స్ ఠాణాలో మాదక ద్రవ్యాల విక్రయాలకు సంబంధించిన కేసులను నమోదు చేయబోతున్నారు. ఎఫ్ఐఆర్‌ల మిగతా 2లో..

## శిశువును బలి తీసుకున్న కుక్క

తొర్రూర్ మండలంలో దారుణం



తొర్రూర్, జూన్ 18, మేజర్ న్యూస్ : మహ బూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని మడిపల్లిలో కుక్క దాడిలో నెలన్నర శిశువు మృతి చెందాడు. మడిపల్లికి చెందిన రేణుకకు నెల్లికుదురు మండలం చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన దర్శనం వెంకన్న తో వివాహమైంది. ప్రసవం కోసం రేణుక తల్లిగారింటికి రాగా మగ శిశువుకు జన్మనిచ్చింది. రేణుక, ఆమె తల్లి వెంకటమ్మ బయట పనుల్లో ఉన్న సమయంలో ఓ కుక్క ఇంట్లోకి చొరబడింది. మంచంలో నిద్రిస్తున్న శిశువు తల పై తీవ్రంగా గాయపర్చింది. ఆ పసికందు ఏడపు శబ్దం మిగతా 2లో..



2 లో

## గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి

- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- ములుగు జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు
- త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం

## పొంచి ఉన్న ప్రమాదం

- ప్రమాద హెచ్చరిక బోర్డులు మరిచిన అధికారులు కాంట్రాక్టర్
- వాహనదారుల ప్రాణాలతో చెలగాటం
- నత్త నడకన కంటాత్మకూర్ నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు
- నిర్లక్ష్యపు నీడలో కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారులు

8 లో





## హనుమకొండ నుండి నరసింహసాగర్ వరకు పల్లె వెలుగు బస్సు సౌకర్యం

### ప్రారంభించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం. జూన్ 18.మేజర్ న్యూస్ సూర్య : ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటి సరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ద నసరి అనసూయ సీతక్క హనుమకొండ నుండి నరసింహ సాగర్ వెళ్లేటువంటి పల్లె వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ బస్సు హనుమకొండ నుండి సాయంత్రం 4:30కు వయా ములుగు,ఏటూరు నాగారం, మంగపేట ద్వారా నరసింహ సాగర్ కు రాత్రి 9 గంటల ఐదు నిమిషాలకు చేరుకుంటుంది. తిరిగి మరసటి రోజు నరసింహ సాగర్ నుండి ఉదయము06.30 గంటలకు బయలుదేరి హనుమకొండకు 11.05 చేరుకుంటుందని వరంగల్ టు డిపో మేనేజర్ జి సురేష్ తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క తోపాటు అధికారులందరూ కూడా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొన్నారు.

## శిశువును బలి తీసుకున్న కుక్క

మొదటి పేజీ తరువాయి..

విని వారిద్దరు ఇంట్లోకి వెళ్లి చూడగా తీవ్ర గాయాలతో శిశువు కనిపించాడు. వెంటనే తొర్రూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషయంగా ఉండటంతో 108లో వరంగల్ ఎంజిఎం కు తరలించగా చికిత్స పొందతూ శిశువు కన్నుమూశాడు. అల్లారు ముద్దుగా చూసుకుంటున్న బిడ్డను కుక్కవచ్చి బలి తీసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## మద్యం షాపుగా మారిన మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయం

మహబూబాబాద్ రూరల్ , జూన్ 18, మేజర్ న్యూస్: అది మానుకోట ఆర్టిఏ కార్యాలయం ఓ అధికారి విధుల్లోనే కూల్ బీర్తో చిల్ అయ్యాడు. ఆఫీసులో ఇదేం పని అనుకుంటున్నారా నిజమే నండి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవవడంతో ఉద్యోగుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. మహబూబాబాద్ రవాణా కార్యాలయంలో ఉద్యోగి డ్యూటీలో చిల్ అయ్యేందుకు ఏకంగా బీరు బాటిల్ టేబుల్పై పెట్టుకుని తాగుతూ విధులు నిర్వర్తిస్తున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా ఆ చిత్రం చూసిన జనం ఆఫీసులో ఇదేం పని సారు అంటూ కామెంట్ చేస్తున్నారు.

# వరంగల్ కేంద్రంగా...

# నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు....!

మొదటి పేజీ తరువాయి..

నమోదు నుంచి మొదలుకుని, అభియోగపత్రాల దాఖలు వరకు ఆయా స్టేషన్ అధికారులే పర్యవేక్షించనున్నారు.ఇప్పుడునున్న పటిష్టమైన నిఘాతో పాటు నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పూర్తి స్థాయిలో నియంత్రించనున్నారు. ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు ఇక్కడ నుంచే వరంగల్ కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న నార్కోటిక్స్ ఠాణా నుంచే మాదక ద్రవ్యాల కేసుల ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు ఠాణా నుంచే నిర్వహించనున్నారు.

ప్రస్తుతం మాదక ద్రవ్యాల కేసుల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న పక్షంలో వారిని ఆయా ప్రాంతాల్లోని శాంతిభద్రతల పోలీస్ స్టేషన్లకు అప్పగిస్తున్నారు. ఈ కారణంగా కేసుల దర్యాప్తు ముందుకు సాగడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ల్లో రోజు వారీ కార్యకలాపాల కారణంగా తదుపరి దర్యాప్తును సమర్థం గా, వేగవం తంగా సాగించేందుకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికా రుల దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో మాదక ద్రవ్యాలకు సంబంధిం చిన కీలక కేసులను నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ద్వారానే పర్యవేక్షించ నున్నారు.

### ఒక్కో పోలీస్ స్టేషన్కు...

నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్కు సుమారు 50 మంది కానిస్టేబుళ్ల ను నియమించేందుకు కసరత్తు ముమ్మరంగా సాగుతుంది. అయితే ప్రస్తుత మున్న వనరులతో పోలీస్ స్టేషన్ల్లో కార్యకలాపాలు సాగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డీఎస్పీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉండనున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న పోలీస్ స్టేషన్కు బిలేదాసి గ్రేడ్లు ఏర్పాటు చేయ నున్నారు. నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్కు డీఎస్పీతో పాటు ఇద్దరు ఇన్ స్పెక్టర్లు, నలుగురు ఎస్సైల ను నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్లోని టీన్యాబ్ ప్రధాన కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ బిలేదాసి గ్రేడ్ హోదా కల్పించాలని టీ న్యాబ్ అధికారులు విన్న వించగా ఇందుకు ముఖ్యమంత్రి సు ముఖత వ్యక్తం చేశారు. వరంగల్ లో ఏర్పాటు చేస్తున్న పోలీస్ స్టేషన్ పరిధి వరంగల్, ఖమ్మం కమిషనరేట్లతో పాటు ములుగు , భూపాలపల్లి , మహబూ బాబాద్ కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కేసులను పర్యవేక్షించేలా పరిధు లు నిర్ణయించారు. నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు నేపథ్యంలో స్టాఫ్ భర్తీపై ఫోకస్ పెట్టారు. స్టాఫ్ భర్తీ పూర్తి అయిన తరువాత పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు.

# గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలి

ఏటూరునాగారం. జూన్. 18 మేజర్ న్యూస్ సూర్య: గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని , అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ,త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.మంగళవారం ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. , జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు.ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని , వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని , కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని గుత్తి కోయా ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆశ అంగన్వాడీల సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పపువ్వు చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తద్వారా గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు అడవి పచ్చదనంగా మారుతుందని ఇప్పపువ్వు , గింజల సేకరణ ద్వారా గిరిజనులకు ఉపాధి లభ్యం అవుతుంది కాబట్టి వాటి పెంపకంపై అధికారులు



దృష్టి పెట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటి వాటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సరిహద్దు దగ్గరగా ఉన్న నేపథ్యంలో జిల్లాలోకి మాదకద్రవ్యాలు వచ్చే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.స్థానిక గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉండే గుత్తి కోయ గ్రామాలకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా స్టాక్ రూమ్స్ ఏర్పాటు చేసుకోవాలని , మహిళలు స్వయం ఉపాధి కుటీర పరిశ్రమలను నెలకొల్పే అంశంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందడంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని వరద ముంపు ప్రాంతాలలో ఫ్లెడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతాలలో నిరంతరం విద్యుత్ సేవలు అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజల నుంచి వచ్చిన సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారితనంగా వాటి సాధ్యాలను వెంటనే వారికి వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డిడి పోచాం, డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్ , ఓ రాజ్ కుమార్, జిసిసి జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన , ఐటీడీఏ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కేసు భయంతో వ్యక్తి మృతి



కన్నాయిగూడెం, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య): కేసు భయంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మల్కాపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మల్కాపల్లి గ్రామానికి చెందిన మడకం జోగయ్య, మడకం బండయ్య, మడవి చుక్కయ్య మరియు పద్దెం లక్ష్మయ్య అనే నలుగురు వ్యక్తులు కలిసి బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని లక్ష్మయ్య, జనగాం సమ్మయ్యల దగ్గర కొంత మొత్తంలో డబ్బులు తీసుకుని 4ఎకరాల వరకు అటవీ భూమిని చదును చేశారు. ఇట్టి విషయం తెలుసుకున్న అటవీ అధికారులు కన్నాయిగూడెం పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. సోమవారం రోజున మల్కాపల్లి గ్రామస్తులు అందరు విత్తనాల పండగలో నిమగ్నమవ్వగా పద్దెం లక్ష్మయ్య (తండ్రి పేరు పోజ్మయ్య, మల్కాపల్లి )ఎక్కడ తన మీద కేసు పెడతారో అనే భయంతో ఇంట్లో ఉన్న పత్తి చేనుకు వాడగా మిగిలిన పురుగుల మందు త్రాగాడని తెలిపారు. అనంతరం గ్రామస్తులు 108 సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు కానీ అప్పటికే లక్ష్మయ్య మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

# నేరుగా దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్



ఏటూరునాగారం జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య : ప్రజల నుంచి నేరుగా దరఖాస్తు స్వీకరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దొడ్ల కొత్తూరు గ్రామస్తుల నుంచి నేరుగా దరఖాస్తును స్వీకరించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ భూమి విషయం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యవసాయం సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నాం అని రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. రైతుల సమస్యలు సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రధాన రహదారిపై విరిగిపడిన మర్రిచెట్టు

# ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్

### తృటిలో తప్పిన ప్రాణాపాయం

వెంకటాపురం నూగూరు జూన్ 18 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో ప్రధాన రహదారిపై ఏపీజీవీబీ బ్యాంక్ ఎదురుగా మర్రిచెట్టు కొమ్మలు ప్రధాన రహదారి పై విరిగిపడ్డాయి. ఈ రహదారిపై భారీ మర్రిచెట్టు కొమ్మలుమంగళ వారం తెల్లవారుజామునవిరిగిపడ్డాయి. చెట్ల కొమ్మలు కరెంటు వైర్ల పై పడటంతో విద్యుత్ సిబ్బంది విద్యుత్ సరఫరా





నిలిపివేశారు. తృటిలో ప్రమాదం తప్పింది చెట్లు రహదారిపై కూలిపో వడంతో, కొన్ని గంటలపాటు ఇసుక లారీలతోట్రాఫిక్కు జామైంది. . రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో మర్రిచెట్టు కమ్మలు ఎప్పుడు విరిగి మీద పడతాయని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన మర్రి చెట్ల కొమ్మలను తొలగించాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు అధికారులను కోరారు

# విద్యార్థులు పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు భద్రయ్య

చెన్నారావుపేట జూన్ 18 (సూర్య మేజర్ న్యూస్): విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్లాయ గూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు భద్రయ్య అన్నారు. మంగళవారం ఎల్లాయ గూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుండి మంజూరైన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, రజిత, పావని, యాకయ్య, అనిత, స్వర్ణలత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.





## నేతాజీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి



మహబూబాబాద్, టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని మంగళవారం వీర నారి రాణి ఝాన్సీ లక్ష్మి భాయిగారి 166వ వర్ధంతిని నేతాజీ సమితి ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జి దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మాలార్పణ చేశారు. అనంతరం మానుకోట గవర్నమెంట్ బాలికల పాఠశాల లోని కె.గిరిజ, ఇ.శ్రీవాణి, కె.వసంత, జి.సునీత టీచర్స్ కి కుంట రజిత ధర్మజాగారణ ద్వారా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవ సమితి అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నేతాజీ సేవా సమితి సేవలలో ఒక భాగమైన వ్యక్తుల యొక్క సన్మానం ఝాన్సీ లక్ష్మి భాయి వర్ధంతి సందర్భంగా మొదలు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి నిర్వహణ కార్యదర్శి కుదురుపాక వివేక్, ధర్మ జాగరణ మానుకోట నగర ప్రముఖ్ రాణా శంకర్, సుశ్రుత ఫౌండేషన్ అధినేత డా. రవీందర్ నాయక్, ఆకారపు విశ్వనాథం, మైస రోహిత్, రవి యాదవ్, సామ శ్రీనివాస్, మాస్టర్ ప్రజ్వాల్, విశ్రాంత సైనికులు సత్యనారాయణ, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జూన్18(మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన ఆలం శ్వేత ఆదివాసీ విద్యార్థిని చదువుపై మక్కువతో కుటుంబ పరిస్థితులు ఆర్థిక పరిస్థితులు సహకరించకున్నా ప్రతిష్టాత్మక నీట్ (జలంధర్)లో సిటు సాధించింది.ఇంటిగ్రేటెడ్ బీఈడీ(బీఎస్సీ, బీఈడీ)చేస్తున్నది. ఆలం శ్వేత కుటుంబం పేద కుటుంబం కావడంతో నీట్ లో కోర్స్ ఫీ, హాస్టల్ ఫీ కట్టలేని పరిస్థితుల్లో చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉండటంతో ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో దాతల సహకారంతో మంగళవారం రోజున ఆలం శ్వేత ఇంటికి వెళ్లి 20వేల రూపాయలు సహాయం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో సహాయ నిధి సభ్యులు పల్ల లచ్చుబాబు, గడ్డం నగేష్,మడప బూమయ్య,పల్లా తిరుపతయ్య, నేరడ్ల సంతోష్,మడప సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం



గీసుగొండ జూన్18 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శాయంపేట(హ) గ్రామానికి చెందిన కొంగర సదానందం అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిశోర్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్ధిక సహాయం నాయకులు మర్రెడ్డి ద్వారా సదానందం కుటుంబానికి అందచేశారు.కార్యక్రమంలో నాయకులు మాదాసి రాంబాబు, శాయంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్,దాడి శివ,మాసాని ప్రకాష్, మైదం వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులను పరామర్శించిన మోకు దెబ్బ నాయకులు



చెన్నారావుపేట జూన్ 18 (సూర్య మేజర్ న్యూస్): గీత కార్మికుడిని మోకు దెబ్బ నాయకులు మంగళవారం పరామర్శించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మేరుగు సంపత్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సంపత్ గౌడ్ కు ఎక్సైజ్ శాఖ, బిసి కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని కార్పొరేషన్ కు రూ. 500 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.పరమర్శించిన వారిలో మోకు దెబ్బ నాయకులు మడూరి సోమన్న గౌడ్, జక్కుల మధు గౌడ్, మేరుగు నవీన్ గౌడ్, చలమళ్ళ సత్యం గౌడ్, మల్లయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ టివిఆర్ సూరి

మంగపేట, జూన్ 18, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంకి బదిలీపై వచ్చిన నూతన ఎస్ ఐ టివిఆర్ సూరి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మంగపేట ఎస్ ఐ గా విధులు నిర్వహించిన గోదరి రవి కుమార్ ములుగు వెళ్లగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ఎస్ ఐ గా విధులు నిర్వహించిన టివిఆర్ సూరి బదిలీపై మంగపేట వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## ముల్కనూర్‌లో ఎక్సైజ్ అధికారుల దాడులు

### 15 లీటర్ల సారా 100 లీటర్ల బెల్లం ధ్వంసం



భీమదేవరపల్లి జూన్ 18 మేజర్ న్యూస్ : వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు వరంగల్ ఎక్సైజ్ సూపరిండెంట్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు ముల్కనూరు గ్రామంలో ని వడ్డెర కాలనీకి చెందిన కొంతమంది మహిళలు అక్రమంగా ఊరు చివర నాటు సారా కాస్తున్నారు అనే పక్కా సమాచారంతో ఎక్సైజ్ సి ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు అధికారులు అక్కడి ప్రాంతం కు చేరుకునే సమయం లో అక్కడ అధికారుల రాకను గమనించిన ఐదుగురు మహిళలు అక్కడున్న పరికరాలను, వస్తువులను అన్ని వదిలేసి పారిపోయారు అట్టి స్థావరంలో పులిసిన బెల్లం పానకాన్ని సుమారు 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం తో పాటు సుమారు 15 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. పారిపోయిన మహిళలు రేణుక, బొమ్మిశెట్టి స్వరూప , సరోజన , గొల్లెన లక్ష్మి, కొమరమ్మ గా గుర్తించారు పారిపోయిన ఇట్టి మహిళలను తొందర్లోనే పట్టుకొని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ కోటి వీరమల్లు లాలయ్య, అయూబ్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పారదర్శకంగా కేటాయిస్తాం

### లబ్ధిదారులు బిఆర్ఎస్ మాయమాటలు నమ్మొద్దు

### పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడారి మాలావతి



భూపాలపల్లి రూరల్ జూన్ 18,మేజర్ న్యూస్ సూర్య: డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని భూపాల్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కడారి మాలతి అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కడారి మాలావతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాలావతి మాట్లాడుతూ సోమవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో న్యాయపరంగా అర్హులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరుగుతుందన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల దోపిడి

### ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ డిమాండ్



పరకాల రూరల్ జూన్ 18 మేజర్ న్యూస్: విద్యా పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారుల ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం జీవోలు విడు దల చేసిన అవి అమలుకు మాత్రం నోచుకోవడం లేదు అని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా ప్రతి ఏటా 30 నుంచి 40% ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని. దీంతో తల్లిదండ్రులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. అనేకసార్లు ప్రభుత్వము అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖ లాలు లేవు అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థలకు ఏజెంట్లుగా పనిచేస్తూ జేబులు నింపుకుంటూ వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డీజీ, టెక్నో కాన్సెప్ట్, ఐఐటి, కరికులం పేర్లతో లక్షల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని. అక్షరాలు నేర్పేందుకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్న స్కూల్ లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం పాఠశాలలో ఎలాంటి విక్రయాలు చేయకూడదని చెప్పినప్పటికీ యదేచ్ఛగా అమ్ముతున్నారు. ప్రైవేటు యజమాన్యాలు పాఠశాలల్లోనే మెటీరియల్స్ అమ్ముకునే ఆధునిక దుకాణాలుగా మార్చుకున్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఫీజు రెగ్యులరేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు పెంచుకోవాలంటే తల్లిదండ్రులు సమక్షంలో నిర్ణయిం చాలని కానీ అదే మీ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ పట్ల దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న పంటను పరిశీలించిన అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జూన్ (18 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీను తన ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలు తీసుకువచ్చి పొలంలో నాటగా అది మొలకశాతం తక్కువ వచ్చిందని కంప్లైంట్ చేయగా అయినవోలు అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత బండారు శీను పంట క్షేత్రాన్ని పరిశీలించడం జరిగింది, దానితోపాటు అదే ప్రైవేటు కంపెనీకి చెందిన రకము మిగతా కొంతమంది రైతుల పొలాలను పరిశీలించారు,





శ్రీను యొక్క పంట పొలంలో విత్తన మొలక శాతం తక్కువ ఎందుకు వచ్చింది అనే దాని కోసం పరీక్ష నిమిత్తం ల్యాబ్ కు శాంపిల్ పంపడం జరిగింది, రిపోర్టు వచ్చిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని అయినవోలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అన్నారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్, బండారు శీను ,తో పాటు చుట్టుప్రక్కల ఉన్న 20 మంది రైతులకు పైగా పాల్గొనడం జరిగింది,

# అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలి

**ప్రజలకు సేవ చేసే అధికారులు చరిత్రలో నిలిచిపోతారు**

**సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలి**


**ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 18 (మేజర్ న్యూస్): అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి లతో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుంటారని ఆ నమ్మకాన్ని కోల్పోకుండా విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు ప్రజలకు 24/7 అందుబాటులో ఉంటానని తెలిపారు. అధికారులు ఈ ఆఫీస్ ఉపయోగించాలని , ఈ ఆఫీస్ నిర్వాహనపై అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ఉద్యోగుల పేరు చరిత్రలో నిలిచిపోతుందని అదే స్ఫూర్తితో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్నన పొందాలని సూచించారు. అధికారులు గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్ , డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, విద్యాశాఖ అధికారి పణిని, డిడబ్ల్యుఓ స్వర్ణలత లేనిన, మైనారిటీ అధికారి ప్రేమలత, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## చెన్నారావుపేటలో భారీ వర్షం..!

**ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరైన జనానికి ఉపశమనం**

**ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం... ఆనందంలో రైతన్నలు**



చెన్నారావుపేట జూన్ 18 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండలంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఎడతెరిపి లేకుండా పడింది. గత కొద్దిరోజులపాటు ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అయిన జనానికి భారీ వర్షం కురియడంతో ఒక్కసారిగా ఉపశమనం కలిగినట్లు అయింది. అంతేకాక వాతావరణం అంతా ఒక్కసారిగా చల్లబడింది. గ్రామాలలోని రైతులు భారీ వర్షం పడడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు ముందస్తుగా పత్తి, మొక్కజొన్న, పసుపు, వేరుశనగ ఇతర పంటలను వేయగా భారీ వర్షంతో వేసిన పంటలకు డోకా లేదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





## వంగరలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా వార్షికోత్సవం

భీమదేవరపల్లి జూన్ 18 మేజర్ న్యూస్ : మాజీ ప్రధాని భారత రత్న పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠా వార్షికోత్సవ కార్యక్రమాలు ఉదయం నుండి ఘనంగా జరిగాయి 18,19 మంగళ,బుధ వారల్లో నిర్వహించాలని పండితులు సూచించడంతో గ్రామ దేవతలకు బ్రహ్మశ్రీ కిరీణ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్థులు కుటుంబ సమేతంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న పాత్రలతో జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.భక్తులు తమ కు తోచిన విధంగా క్షీరాభిషేకం, జలాభిషేక కార్యక్రమాలు నిర్వహించారు పి.వీ.కుటుంబ సభ్యుల పక్షాన పి.వి.సోదరుని కుమారుడు పి.వి.మదన్ మోహన్ క్షీరాభిషేక జలాభిషేక కార్యక్రమం నిర్వహించారు గడి మైసమ్మ కు మొక్కులు సమర్పించారు ఈ వేడుకలో మాజీ సర్పంచ్ రజిత ఉపసర్పంచ్ రాజు,ప్రజా సంఘాల నాయకులు రమేశ్,చక్రపాణి, సుధాకర్, మాజీ వార్డ్ సభ్యులు కొండల్,కళ్యాణి,కుమార్ ,కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి రమేశ్,బుచ్చిరెడ్డి,తిరుపతి రెడ్డి, వెంకట రెడ్డి, సతీష్ రెడ్డి,గ్రామ పెద్దలు సమ్మయ్య,వీరారెడ్డి, పి.వీ మ్యూజియం భాద్యులు లక్ష్మీకాంత్, సీను తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ,సిబ్బంది సమయపాలన పాటిస్తూ చిత్తశుద్ధితో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి రూరల్ జూన్ 18,మేజర్ న్యూస్ సూర్య :అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని అన్ని శాఖలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. మొదటి విడతగా ఏర్పాటు చేసిన 100 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా కలెక్టర్ కార్యాలయం వరకు సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క రోజు దాదాపు 429 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పొదుపు చేయాలనే లక్ష్యంతో ఐడిఓసి కార్యాలయంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, విడతల వారిగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ మహేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### ధరణి పెండింగ్ దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్: జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజ న్ అధికారుల, తహసీల్దారుతో ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ సమీక్షించి త్వరగా పరి ష్కరించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహ సిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓలు సిదం దత్తు, కృష్ణవేణి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అన్ని మండలాల తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం



### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలి

గోవిందరావుపేట, జూన్ 18 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజల అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ వరద ముంపు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని వాగు వరద ప్రవాహ ఉధృతి పెరిగే సమయంలో గృహాలను విడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచిం చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉండే గ్రామాలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా జరిగిన ప్రమాదాన్ని వరద ఉధృతి తీరును స్థానిక గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముంపుకు గురైన గ్రామస్తులు తమకు నూతన గృహాలను నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా వాటిపై అన్ని



విధాలుగా అధికారులతో కూలంకషంగా చర్చించి తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సారిగా కలెక్టర్ తమ గ్రామానికి రావడంతో ప్రాజెక్ట్ నగర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసిల్దార్ సుజన్ కుమార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి , స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండ, జూన్ 18 ,మేజర్ న్యూస్: శానిటేషన్ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే హెచ్చరించారు. మంగళవారం హన్మకొండ శానిటేషన్ సర్కిల్ నెంబర్ 9 పరిధి అశోక థియేటర్ సమీపం లో గల శానిటరీ ఇన్స్పెక్టర్ కార్యాలయం, అమృత థియేటర్ పాయింట్ వద్ద ఉదయం ఐదు గంటలకే పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను కమీషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సిబ్బంది గైర్హాజరు కు గల కారణాలను , గత రెండు రోజులు గా ఎక్కడ పనిచేశారు, ఏ ఏ పనులు చేశారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైతే జీతంలో కోత విధించాలని, అవుట్సోర్సింగ్ శానిటేషన్ సిబ్బంది సుదీర్ఘకాలం విధులకు రాకుంటే తొలగించాలని, పిన్ పాయింట్ ప్రోగ్రాం లో భాగంగా శానిటరీ





ఇన్స్పెక్టర్ లకు చెత్త తొలగింపు, డ్రైన్ లలో డీసిల్టేషన్, రోడ్లను శుభ్రంగా ఉంచడం సంబంధిత అంశాల పై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. కుమార్ పల్లి ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ రెండు వైపులా డ్రైన్ ఉండగా ఒక వైపు చెత్త తొలగించకపోవడం పట్ల జవాన్ పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే ప్రాంతంలో చెత్త రోడ్డుపై ఉండడాన్ని గమనించిన కమీషనర్ చెత్త రోడ్డు పై వేసే వారిపై లిట్టర్ పెనాల్టీ లు విధించాలని సిఎంహెచ్ ఓ ను ఆదేశించారు. అమృత థియేటర్ సమీపంలో అటెండెన్స్ పాయింట్ వద్ద సిబ్బంది అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. అనంతరం మచిలీ బజార్ ప్రాంతం లో శానిటేషన్ తీరు ను పరిశీలించి నిర్వహణ తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ పని తీరు మెరుగు పడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శానిటేషన్ నిర్వహణ తీరు పై స్థానికం గా నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా. రాజేష్, సానిటరీ సూపర్వైజర్ పసునూరి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

హనుమకొండ సూర్య జిల్లా ప్రతినిధి, జూన్ 18, మేజర్ న్యూస్: లింగ నిర్ధారణ పరీక్షల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పి.సి. అండ్ పి. ఎన్. డి. టి. చట్టం( లింగ నిర్ధారణ నిరోధక చట్టం) జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అలాగే పోలీసు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించాలని తెలిపారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠినంగా శిక్షించబడతారని అన్నారు. గ్రామ స్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్త లు ,గర్భిణీ స్త్రీల కు లింగ వివక్షత పై అవగాహనతో పాటు వారిపై నిఘా ఉంచాలని చెప్పారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల







సహకారంతో లింగ నిష్పత్తిని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలు నమోదు చేయించుకున్న ప్పటినుంచి వారిని అనుసరించాలని అన్నారు. ఈనెల 20వ తేదీన నిర్వహిం చనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్ర మానికి సంబంధించిన అవగాహన పోస్టర్లను, బ్యానర్లను ఆవిష్కరించారు. 1నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాలలో ఈనెల 20న నులి పురుగుల నివారణ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 2,36, 488 మంది పిల్లలకు మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఏ. సి. పి. దేవేందర్ రెడ్డి. డి .డబ్ల్యు. ఓ మధురిమ, జిల్లా కోర్టుల ముఖ్యపాలనాధికారి శోభారాణి, మారి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆర్ కృష్ణమూర్తి, జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి యాకూబ్ పాషా , సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్: అన్ని శాఖల జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు.నూతన జిల్లా కలెక్టర్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ డాక్టర్ శారదా దేవి మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం, శాఖల వారిగా సంక్షిప్త సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మానవతా దృక్పథంతో సేవలు





అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు, అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అందరూ అధికారులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులు నూతన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవికు పుష్పగుచ్ఛం, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు, సీదమ్ దత్తు కృష్ణవేణి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ టౌన్, జూన్ 18 , మేజర్ న్యూస్: ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎం స్ట్రాంగ్ రూములను, డిస్టిక్ వేర్ హౌజ్ ను, గోదాం నెంబర్ 11 లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూములను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ పిటిషన్ పీరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవధి 45 రోజులు పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట వరంగల్, తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్



హనుమకొండ ,జూన్ 18 ,మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ పి. ప్రావీణ్య ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, పూల మొక్క, నోట్ బుక్స్ అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు జిల్లా అభివృద్ధి కొరకు పనిచే యాలని , అభివృద్ధిలో రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని మీ మార్గదర్శకత్వంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తామని తెలిపారు. అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు శ్యాం సుందర్, మోయిజ్ ,లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు రాజమౌళి, సలీం, సురేష్, రాజేష్ ఖన్నా, రాంప్రసాద్, రాజమణి, భగవాన్ రెడ్డి అనుప్ ,ప్రణయ్, పృథ్వి, శ్రీనివాస్ ,శ్రీధర్, సుధాకర్ మిస్బా ,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలి



**ధరణి పెండింగ్ దరఖాస్తుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి**

**ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





స్టేషన్ ఘనపూర్ , జూన్ 18, మేజర్ న్యూస్: జిల్లాలోని జాఫర్ గడ్ మండలంలో కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ధరణి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల నమోదు ప్రక్రియను పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ధరణి దరఖాస్తుల నమోదులో ఎటువంటి అలసత్వం వహించరాదని, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా, ప్రత్యేక కార్యాచరణతో పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుల స్కానింగ్, తదితర ఆధారిత డాక్యుమెంట్ ల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సంబంధించిన వివరాలను యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే ఇంటి సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. మీకు ప్రతిరోజూ మంచి నీరు సరిగ్గా వస్తున్నాయా? అని అడుగగా, మాకు ప్రతిరోజూ మంచి నీరు వస్తున్నాయని, ఎటువంటి ఇబ్బంది లేదని ఇంటి సభ్యులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందికి సంబందించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, విధులకు రాని వైద్యులపై చర్యలు చేపట్టి, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశమై, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో ఔషధాలు, కావాల్సిన సామాగ్రి సరిపడా నిల్వలు ఉండేలా చూసుకోవాలన్నారు. సంబంధిత వైద్యులు, సిబ్బంది వివరాలను రిజిస్టర్ లలో ఫోన్ నంబర్ లతో సహా నమోదు చేసి, పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కేజీబీవీ పాఠశాల, హాస్టల్ ని కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గదిని తనిఖీ చేసి, తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. బియ్యం, కూరగాయలు, గుడ్లు, పప్పులు, ఉల్లిగడ్డల నిల్వలను పర్యవేక్షించి, సరైన విధంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించి, చేపట్టిన మౌలిక వసతులను (టాయిలెట్స్, తాగునీరు) పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు యూనిఫాం లను కలెక్టర్ అందజేశారు. తిమ్మంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి, పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను పర్యవేక్షించి, పెండింగ్ లో ఉన్న మిగిలిన మరమ్మతుల పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన, శుచి రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతిరోజూ మీకు గుడ్లు, పాలు, భోజనం సక్రమంగా అందుతోందా అని అడుగగా, నాణ్యమైన భోజనాన్ని మాకు అందిస్తున్నారని, ఎలాంటి ఇబ్బంది లేదని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా బడికి ప్రతిరోజూ హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు, బడి బయట చిన్నారులను బడిలో చేర్చాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం ఘనపూర్ (స్టేషన్) లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, పరిశీలించారు.ఈ తనిఖీలో ఆయన వెంట ఆర్డీఓ వెంకన్న, డీఈఓ రాము, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఆర్ఐ అనిల్, ఎంపిడిఓ సుమన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా టీఎన్జీవోస్



భూపాలపల్లి రూరల్, జూన్ 18, మేజర్ న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ శర్మ ను మంగళవారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు బురుగు రవి ఆధ్వర్యంలో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘంలో రాష్ట్ర సెక్రటరిగా నియమితులైన షఫీ అహ్మద్ ను జిల్లా కలెక్టర్ శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బూరుగు రవి గౌడ్ జిల్లా కలెక్టర్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు తీసుకెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరి షఫీ అహ్మద్, జిల్లా కార్యదర్శి దశరథరామారావు, అసోసియేట్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, వైస్ ప్రసిడెంట్ వంశీకృష్ణ, వేణు, గౌస్, సాగర్, జయంట్ సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

పరకాల రూరల్ జూన్ 18 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రానికి వెళ్లే వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రమాదం పొంచి ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నడికుడ మండలం కంటాత్మకూరు నూతన బ్రిడ్జి ఏర్పాటుకు పనులు ప్రారంభం చేసి నెలలు గడిచిన ప్రమాద హెచ్చరిక బోర్డులు మరిచి వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆర్ అండ్ బి అధికారులపై కాంట్రాక్టు పై పలువురు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు . పరకాల నుండి జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రధాన రహదారిగా మారిన అంబాల రోడ్డు కంటత్మకూరు గ్రామ శివారులో బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పలువురు రైతులు గ్రామస్తులు పలు సంవత్సరాలుగా నిరసనలు చేపట్టి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు మంజులు చేయించుకోవడం జరిగింది. అట్టి పనులు గత ప్రభుత్వంలో గత ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసిన సంవత్సరం కాలం పాటు పనులు ప్రారంభించలేదు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది. అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రస్తుత పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి మళ్ళీ నూతన బ్రిడ్జి ఏర్పాటుకు శంకుస్థాపన చేసి బ్రిడ్జి పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేయడంతో వర్షాకాలం ప్రారంభమయ్యే ముందు నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. వర్షాకాలం వెళ్లాలంటే రాకపోకలకు ఇబ్బంది అయ్యే ఈ బ్రిడ్జి పనులు వర్షాకాలం





వచ్చేవరకు ఈ పనులు పూర్తి కాకపోతే మేము వ్యవసాయం చేసుకోవడానికి ఎలా వెళ్లాలి అంటూ అన్నదాతలు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే కాకుండా పనులు ప్రారంభించి నెలలు గడిచిన ప్రమాదాలు జరుగుచున్న ప్రమాద హెచ్చరిక బోర్డులు మరిచి నిర్లక్ష్యంగా ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని ప్రజల మరియు వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని పలువురు వాహనదారులు మండిపడుతున్నారు. ప్రమాద హెచ్చరిక బోర్డులు మరిచిన అధికారులపై కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పనులు త్వరగా చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు వాపోతున్నారు.మండల ఆర్ అండ్ బి అధికారికి ఫోన్ ద్వారా వివరణ కోసం సంప్రదించగాఫోన్ కు స్పందించడం లేదు ఆర్ అండ్ బి జిల్లా అధికారి సురేష్ బాబును ఫోన్ ద్వారా వివరణ కోరగా... నడి కూడ మండలంలోని కంటత్మకూరు నూతన బ్రిడ్జి పనుల వద్ద తక్షణమే ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రమాదాలు జరగకుండా చూసుకుంటామని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్య కోసం

# ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### కస్తూర్బా గాంధీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



చిట్యాల జూన్ 18 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ. కోటి. 35 లక్షలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనం, అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థినీలు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జీఎస్సార్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు తరగతి గదులను ప్రిన్సిపాల్, అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 700 కోట్ల నిధులతో భవనాల నిర్మాణం మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. డీఎస్సీ నిర్వహించి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పో స్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థుల జీవితాలకు వెలుగులు ప్రసాదించే విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాలికల విద్య, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కస్తూర్బాగాంధీ విద్యార్థినీలు ప్రాథమిక దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని సాధనకు పట్టుదల, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు.విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థినీలు ఆడుకునేందుకు ఆట స్థలం లేదని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే జీఎస్సార్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే గండ్ర సానుకూలంగా స్పందించారు. పలువురు విద్యార్థినీలకు ఎమ్మెల్యే గండ్ర చేతుల మీదుగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏక రూప దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఖాజా మొహీనుద్దీన్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దబ్బెట అనిల్, కోఆప్షన్ సభ్యులు ఎండి రాజ్ మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీ కృష్ణ, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, ఏరుకొండ గణపతి, మన్నెం శ్రీనివాస రావు, ఆరెపల్లి మల్లయ్య, నరసింహారావు, దొడ్డి కిష్టయ్య, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, చిలుకల రాయకోమురు, అల్లకొండ కుమార్, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








### విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### ఎంపీడీఓ ఉమాదేవి

స్టేషన్ ఘనపూర్, జూన్ 18,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్,రాఘవాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను స్థానిక ఎంపీడీఓ ఉమాదేవి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ సర్వేలో భాగంగా పంచాయతి కార్యదర్శులకు ఇచ్చిన టార్గెట్ ను ఎంతవరకు పూర్తి చేశారనే విషయాన్ని ఫోన్ ద్వారా ఆయా గ్రామాలకు సంబందించిన పంచాయతి కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.సర్వే లిస్టులో ఉన్నటువంటి పేర్లన్నీ పరిశీలించి స్టేట్ మెంటును సబ్మిట్ చేయాలని చెప్పారు.పై అధికారుల అదేశాలమేరకు రెండు రోజులలో ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని అదేశాలిచ్చారు. ఎవరైనావిధులలో నిర్లక్ష్యం వహిస్తే వారికి మెమో జారీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.రాఘవాపూర్ గ్రామ పంచాయతీ టార్గెట్ పూర్తయిందని మిగిలిన గ్రామాలలో సర్వే పూర్తి చేయాలని ఎంపీడీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుధీర్ కుమార్, ఈఓ ఏదునూరి సత్యనారాయణ,పంచాయతి కార్యదర్శి అనురాధ, ఏపీవో ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణతోనే జీవకోటి మనుగడ



నెక్కొండ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): వాతావరణ సమతుల్యతను కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే జీవకోటి మనుగడ సాధ్యమని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవడం ముఖ్యమన్నారు. నర్సరీలలో అందిస్తున్న పువ్వులు ,పండ్ల మొక్కలను ,నీడనిచ్చే మొక్కలను విరివిగా నాటి కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్ గీత, యాకయ్య, భూలక్ష్మి, శ్యాంసుందర్, గోపాల్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకి వినతి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

### బొడ్డు స్మరణ ,కుమ్మరి రాజ్ కుమార్




భూపాలపల్లి రూరల్ జూన్ 18,మేజర్ న్యూస్ సూర్య :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్న సెయింట్ పీటర్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ,బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజకుమార్ మాట్లాడుతూ సెయింట్ పీటర్ స్కూలుకు సంబంధించి కనీసం విద్యార్థులకు గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం ,కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడం, స్కూల్ నిబంధనలు పాటించని స్కూల్ ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. బస్ బస్సు నడిపే డ్రైవర్ కు లైసెన్స్ లేకపోవడం గమనార్హంమనీ, స్కూల్లో విచ్చలవిడిగా బుక్స్ ,యూనిఫామ్స్ పై అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ,వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ పై చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు . జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల పేరెంట్స్ రక్తం తాగుతున్నారని, తక్షణమే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ ఈశ్వర్ సాగర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలలో

# ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఏటూరునాగారం జూన్ 18.మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలంలో వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి ప్రాణాష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులకు సూచించారు.మంగళవారం ఏటూరు నాగారం మండలంలోని కొండాయి వరద ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో జరిగిన ఘటనలు పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న కొండాయి గ్రామంలోకి వరద నీరు ఏ విధంగా వచ్చింది , ప్రవాహ ఉధృతి ఏ మేరకు ఉంది అనే అంశాలను స్థానిక తహసిల్దారును అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని , గ్రామస్తులు సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కరించడానికి సులభంగా ఉంటుందని తెలిపారు. 35 లక్షల రూపాయల నిధులతో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొండాయి వంతెన పై జరుగుతున్న తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి



తీసుకురావాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల తహసిల్దార్ జగదీశ్వర్ , పంచాయతీ కార్యదర్శి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.



### అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబానికి

## 50 వేల రూపాయల చెక్కు అందజేత

### మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం. జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య : అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబానికి 50 వేల రూపాయల చెక్కును రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అందజేశారు.మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఇటీవల హత్యకు గురైన అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి 50 వేళ రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ఐసీడీఎస్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



### అభినందించిన ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి

చెన్నారావుపేట జూన్ 18 (సూర్య మేజర్ న్యూస్): ఎన్ఎం ఎంఎస్ స్కాలర్ షిప్ కు మండలంలోని అమీనాబాద్ గ్రామ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి మంగళవారం తెలిపారు. ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు అఖిల, శ్రీ వర్షలు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు రాజేందర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు

ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

అభినందించిన ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి

చెన్నారావుపేట జూన్ 18 (సూర్య మేజర్ న్యూస్): ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు మండలంలోని అమీనాబాద్ గ్రామ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి మంగళవారం తెలిపారు. ఇదే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు అఖిల, శ్రీ వర్షలు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు రాజేందర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గుడ్లను ధ్వంసం చేసిన దుండగులు







కన్నాయిగూడెం, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు అంగన్వాడీ కేంద్రం తలుపులు, తాళాలు పగులగొట్టి లోపల వస్తువులను ధ్వంసం చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పంపిణీ చేయాల్సిన కోడి గుడ్లను చిందరవందరగా పగులగొట్టరు. అంతటితో ఆగకుండా పక్కనే ఉన్న 2వ సెంటర్ లో ఉన్న 500 గుడ్లు, 5వ సెంటర్ లో ఉన్న 200 గుడ్లను ధ్వంసం చేయడం జరిగింది.అలాగే పక్కనే ఉన్న మండలం పరిషత్ ప్రైమరీ పాఠశాలలోని అన్ని గదుల్లో కోడి గుడ్లను పగులగొట్టారు.మంగళవారం రోజున ఉదయం పిల్లలు బడికి వెళ్లి చూడగా ఈ సంఘటన వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ సంఘటనపై సంబంధిత అంగన్వాడీ నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం.

